REGD. NO- A-18 విడిప్రతి 0-20 న. పై. 27-12-63 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 52

## హైదరాబాదు లేఖ

## * 1967 విషయం అప్పుడే ఆలోచనలు!
## * ఏ. సి.-బ్రహ్మానందరెడ్డి సయోధ్యతగా మెలగాలని ముఖ్యమంత్రి అభిలాష
## * శాఖల బదలీ సూచిస్తున్న రహస్యం

వచ్చే 1967 జనరల్ ఎన్నికలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, రాష్ట్ర రాజకీయ రంగాన్ని వీడి, ఢిల్లీ పార్లమెంటు రంగంలో ప్రవేశించబోతున్నారు. ఈ విషయాన్ని ఆయన యింతస్పష్టంగా చెప్పకున్నా, మరో మూడేళ్ళతర్వాత ముఖ్యమంత్రి పదవినుంచి నిష్క్రమించబోతున్నామని మాత్రం వారు స్పష్టంచేశారు.

ఆనాటినుంచి, రానున్న ముఖ్యమంత్రి పదవికోసం, యిప్పటినుంచే నల్గురైదుగురు మంత్రులు నిచ్చెనలు వేసుకుంటున్నారు. మాజీ మంత్రి వర్గీయులనబడే వారితో కలసి, మంత్రి వర్గీయులలో తంత్రం మంత్రంచేసి పైకి రావాలనే అభిలాషతో ఒకరిద్దరు మంత్రులు ప్రయత్నాలుకూడా ప్రారంభించారు.

మనరాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి మీద ఆశపెట్టుకుని అర్రులు చాచుతున్న వారిలో నలుగురు మంత్రులు కూడా వున్నారు. వారందరూ సంజీవరెడ్డిగారికి బలంగా వుంటూనే, ఎవరిబలాన్ని వారు పెంచుకుంటూ, పెరవారు బలపడకుండేందుకు యథాశక్తి కృషి సాగిస్తూనే వున్నారు.

ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు యిదంతా ఒక కంట కనిపెడుతూనే వున్నారు. కామరాజు పథకంక్రింద మన ముఖ్యమంత్రి పదవీ త్యాగం చేస్తారని తలంచి, ఎవరికివారుముఠాలుకట్టనారంభించిన విషయం యెవ్వరికీ తెలియనిదిగాదు. ఐతే ఆ ప్రయత్నాలన్నింటికీ పురిట్లోనే సంధి కొట్టినట్లయింది. ముఖ్యమంత్రి రాష్ట్ర రంగంవదలటంలేదనితేలటంతోనే ముగ్గురు మంత్రులు తెప్పరిల్లుకుని తమతమ ప్రయత్నాలను విరమించుకున్నారు. కానీ యిరిగేషన్ మంత్రిని అవహించిన గ్రహాలు మాత్రం వదలినట్టులేదు.

పి. సి. శక్తులమంటూ ఒక బృందం బయలుదేరి యితరులందరిమీద ఆరోపణలు స్థాయిలో నోరుచేసుకుని బజారుకెక్కారు కొందరు. అల్లరికి దారితీసిన వీరి పోకడలు ఒక దశలో మంత్రి పి. సి.కి గూడా పీవగింపు కల్గించాయట. ఐనా ఆయనేమి చేయగలరు? ఎవరినోరు కట్టివేయగలరు? జరిగిందేమో జరిగిపోనేపోయె!

కృష్ణాజిల్లాలో గ్రూపు కట్టుతామని బయలుదేరి కాంగ్రెస్ కార్యాలయంలో కాయకల్ప చికిత్స ప్రవేశపెట్టుటకు కారకులైన ఈశక్తశిలామణులు కమ్యూనిస్టులతో చేతులుకలిపి కాంగ్రెస్ మంత్రులనే తూర్పారపట్ట నారంభించారు. వేరొకవంక రాజకీయ తంత్రంతో, ఏ రాజానైతే పడి వీధిలో విమర్శిస్తున్నారో ఆ రాజాగారి దగ్గరకే చేరి, మనంమనం రాజీపడదామంటూ పి. సి. దగ్గరకు రప్పించి ఏదో ప్రయత్నం జరిపారట. ఇదంతాకూడా ఎందుకయ్యా అంటే 1967 నాటికి మంత్రి పి. సి. ముఖ్యమంత్రిత్వానికి మద్దతు చేకూర్చడానికే అని చెప్పడంగూడా జరిగింది.

శ్రీ సంజీవరెడ్డిగారు ఆయనకు నచ్చచెప్పి పంపించారని, 1967లో ఢిల్లీపార్లమెంటరీ రంగానికి వెళ్ళటం ఖాయమని తేలిపోయింది. ఐతే, తన తర్వాతగూడా రాష్ట్రానికి సుస్థిర నాయకత్వం వుండాలనే ఆయన అభిలాష. ముఖ్యమంత్రి పదవికోసం బ్రహ్మానందరెడ్డి, పి. సి. గారలిరువురి మధ్య పోటీ రావచ్చునని ఆయన ముందుగానే పసిగట్టి, అలాంటి అవాంఛనీయ పరిస్థితి యేర్పడకుండేందుకు తాను చేయగల్గినదంతా చేస్తున్నాడు. దీని ఫలితం యెట్లుండునో చూడవలసి వుంది.

ఈమధ్య పోర్టుఫోలియోలను చాలా మట్టుకు వదులుకొని, వాటిని యితర మంత్రులకు వప్పగింత పెట్టడంలో ఆయన ఆలోచనలు తెలుసుకోగల వారికి అర్థమయ్యేటట్లుగానే వ్యవహరించారు.

బ్రహ్మానందరెడ్డి తన తర్వాత రాష్ట్ర మునకు నాయకుడు కావలెనను సూచనాత్మకంగానే, వారిని శాసనసభా నాయకుడుగా నియమించడం జరిగిందని; అదే విధంగా పి. సి.కి ప్రాధాన్యంగూడా వుంటుందని, వారిరువురూ కలసి మెలసి వ్యవహరించుకోవాలని సూచిస్తూ, ఆయన బాధ్యతలనూ పెంపుచేశారు. ఈ నూతన వాతావరణానికనుగుణ్యంగా పి. సి. శిష్యులనబడే వారు తమ నడతను సవరించుకోగల్గినచో రాష్ట్రంలో పారిశ్రామిక రంగము ముందంజ వేయుటకు... [continued below]

—8 వ 12-వ పేజీలో



'కలవారి కోడలు' లో కృష్ణకుమారి

నిజజీవితంలో కోడలుకాని ఈ తార చిత్రజీవితంలో కోడలుకాక తప్పలేదు!

నడచిపోతుంది. అట్టుగాక ఇంకా గ్రూపులు కట్టుకుంటూ పోవాలనే పేరాశతోనే వుంటేట్లయితే, రాజకీయంగా అనేక అవాంఛనీయ విషమ పరిణామాలకు మున్ముందు దారితీయగలదు. ఈ విషయంలో మంత్రి పి. సి. తనకేమీ తెలియనట్లు వుండటం కూడా మంచిదికాదంటారు ఇచ్చటి రాజకీయజ్ఞులు కొందరు. —

### బియ్యం నిర్బంధ సేకరణ

# నెల్లూరు మిల్లర్లలో తీవ్రఅలజడి


బియ్యంరవాణాను నిషేధించిన ప్రభుత్వము, నిర్బంధ సేకరణకు పూనుకోవడంతో నెల్లూరుమిల్లర్లలో తీవ్రఅలజడి ఏర్పడింది.

ఈ సేకరణ క్రొత్తదిగాదు. ధాన్యం వ్యాపారులు కాముకొనేదానిలో నూటికి 40 వంతులు ప్రభుత్వానికి స్వచ్ఛందంగా యివ్వాలనే యేర్పాటువుంది, ఆ ప్రకారం ఈ సంవత్సరం దాదాపు 5 వేల టన్నులు సేకరించడంగూడా జరిగింది. అయితే ధర పెరిగినతర్వాత అధికార్లు సేకరణకు పూనుకోవడంగాని, మిల్లర్లు యివ్వటంగాని జరుగలేదు. ప్రభుత్వ బియ్యంసేకరణకార్యక్రమం పూర్తిగా స్తంభించిపోయివుండినది. అలాంటిది ఇప్పుడు వున్నట్లుండి, ఆదమరచి ప్రభుత్వం సేకరణకు పూనుకోవడంతో అలజడియేర్పడింది.

మిల్లర్లు పుట్టి రూ 450 మొదలు రూ. 480 ల వరకు ధరపెట్టికొనడం; ప్రభుత్వ ధరకు, మిల్లర్లు కొన్న ధరకు దాదాపు రూ 150 లు తేడావుండడం; ఈ సమ

—8 వ 12-వ పేజీలో

పొలాలమీద మీకు అధిక లాభం కావాలా?



ఐతే మీకు కావలసిన ట్రాక్టర్ ఇదిగో - మాసీఫెర్గూసన్ 1035!

నేడు ప్రపంచంలో ఇతర కంపెనీల ట్రాక్టర్లకన్న మాసీ-ఫెర్గూసన్ ట్రాక్టర్లు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ఇండియాలో అమ్మడయ్యే ప్రతి రెండు ట్రాక్టర్లలో ఒకటి మాసీ-ఫెర్గూసన్ 1035. ఇది ఫెర్గూసన్ డెప్త్ కంట్రోల్ విధానంలో సమగ్రమైనది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మాసీ-ఫెర్గూసన్ సంస్థ సహకారంతో ట్రాక్టర్సు అండ్ ఫారమ్ ఎక్విప్‌మెంటు లిమిటెడ్‌వారిచే ఇండియాలో (మద్రాసునందు) వారి తన ఫ్యాక్టరీలో నేడు మాసీ-ఫెర్గూసన్ 1035 ట్రాక్టరు తయారౌతూంది.

ట్రాక్టరు రిపేరీలు గూడా సకాలములో చేసి యివ్వగలము.

ఇతర వివరాలకు నేడే మాకు వ్రాయండి:-

మెయిన్ డీలర్సు:

యం. జి. బ్రదర్సు,

నెల్లూరు

(నెల్లూరు - చిత్తూరు - గుంటూరుజిల్లాలకు)

బ్రాంచి :: గుంటూరు

MASSEY-FERGUSON

